క్లుప్తంగా

హెల్త్ కార్డుల పంపిణీ



హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తున్న కమిషనర్

డోన్ : పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం తెలిపారు. స్థానిక 16వ సచివాలయం పరిధిలో మంగళవారం ఆయన ఆరోగ్య కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సేవాభావం అలవర్చుకోవాలి



పింఛన్ అందజేస్తున్న నరసింహారెడ్డి

కోవెలకుంట్ల: ప్రతి ఒక్కరూ సేవా భావం అలవర్చుకుని తమ సంపాదనలో కొంత మొత్తాన్ని దానధర్మాలు చేయాలని ప్రకృతిపీఠం అధ్యక్షుడు, రిటైర్డ్ లైబ్రేరియన్ నరసింహారెడ్డి చెప్పారు. అనాథలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రతి నెల అందజేసే పింఛన్ల ప్రక్రియను మంగళవారం స్థానిక పరంధామ నిలయంలో చేపట్టారు. పట్టణానికి చెందిన 150 మందికి ఒక్కొక్కరికి రూ. 100 చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం నారాయణస్వామి, సంస్థ సభ్యులు సుబ్బయ్య, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న కౌన్సిలర్లు

డోన్ : జగనన్న కాలనీలో ఇంటి నివేశ స్థలాలు పొందిన లబ్ధిదారులకు గృహ నిర్మాణ రిజిస్ట్రేషన్ పత్రాలను 14వ సచివాలయం పరిధిలో కౌన్సిలర్లు బోయ సుమలత, మిట్టా ఉమామహేశ్వరి మంగళవారం అందజేశారు. దొరపల్లె, ఉడుములపాడు లేఅవుట్లలోని జగనన్న కాలనీలలో ఇళ్లు నిర్మించుకున్న 25, 26, 27వ వార్డులకు చెందిన 140 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న రిజిస్ట్రేషన్ పత్రాలను వారు అందజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

కోవెలకుంట్ల: మండలంలోని జోళదరాశి గ్రామంలో నంద్యాల శాంతిరాం ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఆసుపత్రి డాక్టర్లు దాక్షాయిని, జ్యోతి, విజయ్‌కుమార్ రోగులకు సాధారణ జ్వరం, దగ్గు, జలుబు, బీపీ, షుగర్ తదితర రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఈర్నపాటి సుబ్బరాయుడు, ఆసుపత్రి పీఆర్‌ఓలు రమణ, కిషోర్‌బాబు, ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం వెళ్లి పింఛన్ అందజేత



క్రిష్ణవేణికి పింఛన్ సొమ్ము అందజేస్తున్న రాధ

అవుకు: మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామానికి చెందిన వెంకప్పగారి క్రిష్ణవేణి కోడలికి ఆరోగ్యం సరిగా లేకపోవటంతో కొన్ని రోజులుగా అనంతపురం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుంది. కోడలికి తోడుగా క్రిష్ణవేణి అక్కడే ఉంటుంది. ఈ మేరకు వలంటీర్ రాధ మంగళవారం అనంతపురానికి వెళ్లి క్రిష్ణవేణికి పింఛన్ సొమ్ము రూ.3వేలు అందజేశారు. అమ్మాయి అయినా ఇంతదూరం వచ్చి పింఛన్ అందజేయటంతో లబ్ధిదారురాలితో పాటు కుటుంబ సభ్యులు వలంటీర్ రాధకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

బేతంచెర్ల: ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అంబుడ్స్ పర్సన్ సురేంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ముద్దవరం గ్రామ పంచాయతీలోని కొండలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. కూలీలతో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు రూ. 272 వేతనం పడుతుందన్నారు. వేసవి నేపథ్యంలో ఉదయం పూటనే పనులకు హాజరు కావాలని కూలీలకు సూచించారు. మల్బరీ షెడ్లు, రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. ఏపీఓ శేషన్న, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ మహేంద్ర పాల్గొన్నారు.

ప్రభుత్వం చేసిన మేలును వివరించండి

- వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలి
- ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేశాం
- ప్రజలకు అర్థమయ్యేలే బాధ్యతగా విశదీకరించాలి
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సంజామల: సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేశామని, ప్రభుత్వం నుంచి పేదలకు జరిగిన మేలును ప్రజలకు వివరించాలని సూచించారు. మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వైస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చిన్న బాబు, రాజశేఖర్‌రెడ్డి, బనగానపల్లె నియోజక వర్గం సచివాలయ కన్వీనర్ సూర్యనారయణ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ద రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మేము సిద్ధం–నా బూతు సిద్ధం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లడుతూ రెండు నేలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఘన విజయం సాధించే విధంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలన్నారు. జగనన్న ప్రభుత్వ ప్రజలకు జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వారికి అర్థమయ్యేలా విశదీకరించాలని సూచించారు. రాబోయే రెండు నెలలు కీలకమని, పార్టీ శ్రేణులు సైనికునిల్లా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుంటుంబానికి దాదాపు రూ.2 లక్షల నుంచి రూ.5లక్షల వరుకు లబ్ధి చేకురిందని, ఆ విషయాన్ని గుర్తు చేసి జగనన్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడేలా చైతన్య పరచాలని కోరారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న విద్య దీవెన, వసతీ దీవెన, వైఎస్సార్ ఆసార, జగనన్న తోడు, వైఎస్సార్ చేయూత, ఇళ్లస్థలాలు, పక్కా గృహాలు తదితర 32 సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. అదే విధంగా గత టీడీపీ ప్రభుత్వం చేసిన మోసాలను, చంద్రబాబు చెప్పి అబద్ధాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల రామ చంద్ర రెడ్డి, ఆకుమల్ల సోసైటీ చైర్మన్ గౌరిగారి నాగేశ్వర్ రెడ్డి, గౌరిగారి వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్గోని సర్పంచ్ ధొర, నాయకులు ఆల్వకొండ ఎస్‌సీ బాబు, శివరామిరెడ్డి, తులసిరెడ్డి, సత్యమయ్య, సరేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, దేశాయ్ రెడ్డి, నరసింహారెడ్డి, నారయణ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం

బనగానపల్లె నియోజకవరాన్ని అంకితభావంతో అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని, సంక్షేమం, అభివృద్ధి కలిపి రూ.1,645 కోట్లు వెచ్చించామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలు మెదలు అయినపప్పటీ నుంచి బనగానపల్లెకు ఇంత సంక్షేమం, అభివృద్ధి జరగలేదన్నారు. చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తల కింద తప్పసస్సు చేసిన నియోజక వర్గానికి ఇంత సంక్షేమం, అభివృద్ధి చేయలేరని ఎద్దవా చేశాడు. ఎన్నికల ముందు కొత్త బిచ్చగాళ్ల రూపంలో మీ ముందుకు వస్తారని, వారి మాయ మాటలు నమ్మొద్దని ప్రజలను కోరారు. అసత్యారోపణలే ఆయుధంగా టీడీపీ నాయకులు అమలు చేయలేని హామీలు గుప్పిస్తారని, వాస్తవాలను గుర్తించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా నిలువాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని ప్రజలను కోరారు.

పేదల ఆర్థికాభివృద్ధే జగనన్న ధ్యేయం



రూ.43.95లక్షలతో నిర్మించిన ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె రూరల్ : పేదలు ఆర్థికాభివృద్ధే సీఎం వైఎస్ జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని రామక్రిష్ణాపురం గ్రామ పంచాయతీలో రూ.87లక్షలతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.43.95లక్షలతో నిర్మించిన ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు, రూ.7లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, కాలనీల్లో రూ.36లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో రామక్రిష్ణాపురం గ్రామంలో ఎలాంటి పనులు జరగలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకిరాగానే పలుకూరు గ్రామ పంచాయతీలో ఉన్న ఈ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా మార్పు చేసి అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. గత టీడీపీ పాలనలో మాజీ సీఎం చంద్రబాబు పేదల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, ప్రస్తుతం ఎన్నికల తరుణంలో అధికారం కోసం మేం కూడ అమ్మ ఒడి ఇస్తాం, ఉచిత గ్యాస్ సిలిండర్ల, మహిళలకు బస్సులో ఉచిత ప్రయణం అంటూ మోసపూరిత హామీలు గుప్పిస్తున్నారిన ఎద్దేవా చేశారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు,బనగానపల్లె మండలాల కన్వీనర్లు కాటసాని తిరుపాల్‌రెడ్డి, ఎస్ జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు నాగేంద్ర, గోపాల్‌రెడ్డి, గోవింద్‌చౌదరి, రవిప్రసాద్, పెద్ద గోవింద్, బాలాంజనేయులు, జయకృష్ణ, బాలచంద్రుడు, నాగభూషణం, కేశవరావు, బాలమద్దయ్య, చిన్న మద్దయ్య, యల్ల నాగేంద్ర, నరసింహులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఉమామహేశ్వరరెడ్డి, ఏఈ సాయికృష్ణ, పీఆర్ ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం, బ్రహ్మగుండం క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

డోన్ టౌన్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8వ తేదీ శివరాత్రి పండుగ బుధవారం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అర గంటకు ఒక బస్సు చొప్పున డోన్ నుండి శ్రీశైలానికి ఏర్పాటు చేశామన్నారు. డోన్ నుండి శ్రీశైలానికి రూ.400 చార్జి, కర్నూలు నుండి శ్రీశైలంకు రూ.350 చార్జి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 6వ తేదీ నుండి 9వ తేది వరకు శ్రీశైలంకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే వెల్దుర్తి సమీపంలోని బ్రహ్మగుండానికి 8వ తేదీ శుక్రవారం నుండి తేరు లాగు రోజు ఆదివారం 10వ తేదీ వరకు పది ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ వాహనాలు, ఆటోల ప్రయాణం సురక్షితం కాదని, ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని డీఎం ప్రజలకు సూచించారు.

7న బహిరంగ వేలాలు

బనగానపల్లె: బనగానపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 7న ఉదయం 11 గంటల కు బహిరంగ వేలాలు నిర్వహిస్తున్నట్లు ఈఓ ఖలీల్ తెలిపారు. దినవారపు మార్కెట్, వాహనం స్టాండ్, జంతు వధశాల, గ్రామ పంచాయతీ పార్క్‌లకు వేలాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి వ్యక్తులు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నాలని ఈఓ సూచించారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

కోవెలకుంట్ల: స్థానిక ఎల్‌ఎం కాంపౌండ్‌కు చెందిన ఓ మహిళ మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. 108 అంబులెన్స్ సిబ్బంది సమచారం మేరకు.. కవితారాణి కుటుంబ సమస్యల కారణంగా చీరెతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన చెరువుపల్లె గ్రామానికి చెందిన 14 కుటుంబాలతో ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె : బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి ప్రతి రోజు వలసల పరంపరలు కొనసాగుతున్నాయి. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని స్వగృహం వద్ద మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన 14 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆ గ్రామానికి చెందిన ఆంజనేయులు, మద్దిలేటి అబ్బాస్, యల్లయ్య, పేతురు, భూపాల్, హుస్సేన్‌బాషా, మద్దయ్య, హుస్సేన్‌సాహెబ్, మహేంద్ర, చాంద్ బాషా, శేఖర్, రామనాయుడు, మేకల మధు తదితరులు ఎమ్మెల్యే పార్టీ కండవకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లభిస్తున్నందున ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పుల్లయ్య, జి బాషా, నాగమద్దిలేటి, కృష్ణుడు, శివ, రామచంద్రుడు, మహేష్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజల వద్దకే పాలన



బోంచెర్వుపల్లిలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ప్యాపిలి: గ్రామ, వార్డు సచివాలయాలతో ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను అందుబాటులోకి తెచ్చిందని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్యాం రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నేరేడుచెర్ల, బోంచెర్వుపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను సర్పంచ్‌లు అనిల్, సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మంగళవారం వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామాలు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, తులసిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామం అభివృద్ధి కాటసాని కుటుంబం బాధ్యత



మారెమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి

అవుకు: తమ సొంత గ్రామమైన గుండ్లశింగవరాన్ని అభివృద్ధి చేయటం కాటసాని కుటుంబం బాధ్యతగా తీసుకుంటుందని బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గుండ్లశింగవరంలో కాటసాని కుటుంబం, గ్రామ సంఘం రూ.12లక్షలు సమకూర్చి చేపట్టిన నూతన మారెమ్మ ఆలయ నిర్మాణానికి మంగళవారం వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే గ్రామంలో రూ.2.60 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు. అంతేకాకుండా అతి పురాతన రంగనాయకుల ఆలయ నిర్మాణానికి రూ.1.78 కోట్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాటసాని లక్ష్మినారాయణ రెడ్డి, ఉమ్మడి రామిరెడ్డి, రామపుల్లారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



బేతంచెర్ల కలశాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు



వాటర్ సంప్ వద్ద గంగమ్మ పూజ నిర్వహిస్తున్న వేదపండితులు, ఎంపీపీ, మహిళలు

- గోరుకల్లు రిజర్వాయర్ నుంచి వచ్చిన కృష్ణ జలాలకు పూజలు
- మొదటి విడతలో బేతంచెర్లకు తాగునీటి సరఫరా

బేతంచెర్ల: ఏళ్లనాటి డోన్ నియోజకర్గ ప్రజలు కల నెరవేరుతోంది. ప్రజలు దశాబ్దాలు తాగునీటికి పడిన ఇక్కట్లను గుర్తించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శాశ్వత పరిష్కారం చూపుతున్నారు. మంత్రి బుగ్గన ప్రత్యేక చొరవతో డోన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి వాటర్ గ్రిడ్ పథకం కింద రూ. 351 కోట్లు మంజూరు చేయించడంతో ఈ మేరకు చేపట్టిన పైపులైను, ట్రిట్మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ మేరకు మంగళవారం గోరుకల్లు రిజర్వాయర్ నుంచి మొదటి విడతలో బేతంచెర్ల పట్టణానికి వచ్చిన కృష్ణా జలాలకు పూజలు నిర్వహించారు. ఆయా కాలనీల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. మంత్రి బుగ్గన స్వగృహం నుంచి నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, ఆయా కాలనీల మహిళలు కలశాలతో మంగళవాయిద్యాల మధ్య పట్టణ పుర వీధుల గుండా ఊరేగింపుగా ధరణి టౌన్ షిప్‌లోని పంప్ హౌస్ చేరుకున్నారు. వేదపండితులు జ్వాలా చక్రవర్తి, కల్యాణ చక్రవర్తి మంత్రాలు చదువుతుండగా ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, మహిళలు కృష్ణా జలాలకు పూజలు నిర్వహించారు. గంగమ్మకు చీరె, సారె సమర్పించి మంగళ హారతులిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అపర భగీరథుడని ఈ సందర్భంగా ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలి, ఖాజా, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి కొనియడారు. ప్రజల తరఫున మంత్రి బుగ్గనతోపాటు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు నాగ వెంకటేశ్వర్లు, పర్వీన్, కౌన్సిలర్స్ ఇబ్రహీమ్, చింతల నాగిరెడ్డి, మధు, కోట్ల మధు సూధన్, శకుంతల, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, గూని నాగరాజు, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మద్దిరెడ్డి, డీలర్ మనోహర్, డక్కి శేఖర్, ఎద్దులన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బుగ్గన చొరవతోనే నీటి సమస్య పరిష్కారం



గతంలో పదేళ్లు బేతంచెర్ల పట్టణ సర్పంచ్‌గా సేవలు అందించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తాగు నీటి కష్టాలను కళ్లారా చూశాడు. ఆ రోజుల్లో సర్పంచ్‌గా బేతంచెర్ల పట్టణం చుట్టూ బోర్లు తవ్వించి తాగునీటి సమస్యను తీర్చాడు. నేడు పెరిగిన పట్టణ జనాభాకు అనుగునంగా మంత్రి బుగ్గన శాశ్వత ప్రాతిపాదికన పట్టణంలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాడు. మంత్రి చొరవతోనే నీటి సమస్యకు పరిష్కారం లభించింది.

– పిట్టల జాకీర్, బేతంచెర్ల పట్టణం

డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన మంత్రి



ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో మంత్రి బుగ్గన డోన్‌ను మోడల్ నియోజవకర్గంగా తీర్చిదిద్దారు. మంత్రి బుగ్గన ముందు చూపుతో ఏలాంటి తాగునీటి వసతి లేని డోన్ నియోజకవర్గానికికు సాగు, తాగునీరు అందించాడు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి మంత్రి బుగ్గన సాయం మరువం. ప్రభుత్వానికి కృతజ్ఞతలు. – షేక్ ముబీనా,

పట్టణ ఐదవ వార్డు కౌన్సిలర్

పట్టణ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాడు



బేతంచెర్ల పట్టణంలో ఏళ్లతరబడి నెలకొన్న తాగునీటి సమస్యకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు బుగ్గన. ప్రతి సమస్యనూ పరిష్కరిస్తున్నారు. పట్టణంలోపాటు ప్రతి గ్రామానికి రోడ్లు ఏర్పాటు చేయించారు. విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్నారు. ప్రత్యేకించి తాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి బుగ్గన చూపిన చొరవ అభినందనీయం. ప్రజల తరపున కృతజ్ఞతలు. – శకుంతల,

డోన్ పట్టణం, 20 వార్డు కౌన్సిలర్

చట్టాలపై అవగాహన ఉండాలి

అవుకు: విద్యార్థినులు చదువుతో పాటు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పావని, శివమ్మ సూచించారు. మంగళవారం అవుకు పట్టణ సమీపంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ హెమీమా ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సూచనలు, సలహాలు చేశారు. అలాగే విద్యా హక్కు చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, లైంగిక నేరాల నుండి రక్షించే చట్టాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం ఎంపీపీ పాఠశాలలో జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్‌ఎస్ బ్రహ్మానంద ఆచారి విద్యార్థులకు మంగళవారం విజ్ఞానం పెంచే పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పంపిణి కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీవీ నరసింహులు, ఎస్ అహమ్మద్‌హుస్సేన్, నాగరాజు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.


సంతాపం

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన సునార్ అల్లాబకాష్ కుమారుడు యూసుఫ్(35) అనారోగ్యంతో కర్నూలులోని ప్రైవేట్ వైద్యశాలలో మంగళవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి యూసుఫ్ ఇంటి వద్దకు వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, ఎంపీటీసీ సభ్యుడు తాహిర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్, కరణం మొహీద్దిన్, మహమ్మద్‌హుస్సేన్, ఫయాజ్, చాంద్‌బాషా, కార్పెంటర్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



పెట్నికోటలోని గ్రామ సచివాలయం



చెంచు గూడేంకు ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొలిమిగుండ్ల మండలంలోని గ్రామాల రూపు రేఖలే మారి పోయాయి. కనీవినీ ఎరుగని రీతిలో పల్లెల్లో అభివృద్ధి పనులు జరిగాయి. బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆరు గ్రామాల్లో రూ.7కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ముందుగా తుమ్మలపెంట జగనన్న కాలనీలో 61 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేస్తారు. బందార్లపల్లెలో రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభోత్సవం చేస్తారు. అదేవిధంగా తిమ్మనాయినపేటలో రూ.1.25 కోట్లతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్, సీసీ రోడ్డు,గ్రావెల్ రోడ్డు, నాగిరెడ్డిపల్లెలో2.65 కోట్లతో బిఠాడిపత్రి వరకు తారురోడ్డు, ఓవర్‌హెడ్ ట్యాంక్, సీసీ రోడ్లు, ఎస్సీ కాలనీలో బ్రిడ్జి, క్లోజింగ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తారు. అలాగే బిఠాడిపత్రిలో రూ.80 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్, చెంచుగూడేంకు సీసీ రోడ్డు, బిఉప్పలూరులో రూ.40 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులు ఓపెనింగ్ జరుగనున్నాయి. చివర్లో పెట్నికోటలో 1.60 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ప్రారంభిస్తారు. 24 గంటల విద్యుత్ సరఫరా శిలాఫలకం, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, బల్క్‌మిల్క్ సెంటర్, విలేజ్ హెల్త్ క్లీనిక్ పనులను వారు ప్రారంభించి అక్కడే ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

నేడు అవుకుకు ఎమ్మెల్యే రాక

అవుకు: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం అవుకు పట్టణానికి వస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ముస్లిం సోదరులకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కాటసాని సొంత నిధులు రూ.5లక్షలతో కొండ మీద ఉన్న ఈద్గాకు చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. ఈద్గా చుట్టూ ఫిన్సింగ్, గేటును ఏర్పాటు పూర్తయ్యాయని, వీటిని ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా ముస్లిం స్మశాన వాటిక కాంపౌండ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాటసాని ప్రారంభిస్తారని చెప్పారు. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కాటసాని తిరుపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.